ఆంధ్రపత్రిక ✱ సౌరస్వతానుబంధం

1953 సం॥ జూలై 5-వ తేదీ, ఆదివారము



అప్పికట్లలో జయలక్ష్మి రైసుమిల్లు ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ కొల్లి రఘురామయ్య, చిత్తూరు వి నాగయ్యగార్లను గ్రామస్థులు సన్మానించినప్పటి దృశ్యం. చిత్రంలో శ్రీ మన్నె చెంచురామయ్య దొరగారు (మేనేజింగు ప్రొప్రయిటరు) తదితర ప్రముఖులు కూడా వున్నారు.

కథానిక:

నిమిత్తమాత్రులు

—శ్రీ వి. ఎస్. అమరాని—

మోహనరావు ఆ యింట్లో మానివాళ్ళవలూ అలేరు. ఆ యింటివాళ్ళు కొనివి అవకాశం నిజానికి మోహనరావు ఆ యింట్లో ఎవరికీ చుట్టం కాదు. కాని, మోహనరావు తహసీల్దారుగా రింట్లో వే తండి తింటారు పనులు, ఏ కొంపకెంపేపోయినా మోహనరావు ఆ ఇంట్లో నే వుంటాడు. వాళ్ళ ఆ యింట్లో ప్రత్యేకం సిక గదికూడా వున్నది అంగులో మోహనరావుకున్న కొద్ది సామానులు వున్నవి వీటన్నింటికీ యేంలే! అధికారుల ఇండ్లల్లో యిటువంటి అనామకు మనుషుల నేకమంది వుంటూంటారు. అటువంటి వార్లలో మోహనరావు ఒకడని అనుకోవటానికి వీలేమీ లేదు.

ఎందుచేతనంటే తహసీల్దారుగారు మోహనరావును వెంట పెట్టుకొని వాడి వుద్యోగంకొంకు ఎంతమంది అధికారులవద్దకో వస్తారు అటువంటప్పుడు మోహనరావు తహసీల్దారుగారికి ఏమీ కాడని అనుకోవడం ఎట్లా సాధ్యమవుతుంది?

తహసీల్దారు సుందరరామయ్యగారి వంట అధికారికి ఈ స్వభావం కూడా సహజమే ననుకుందాం అయితే మోహనరావుకు మూడు పూటలాతిండి పెటడమే కాకుండా, ఇంట్లో తన యిష్టపు కిలలతోపాటు వాడికి కూడా సుందు, బూట్లూ మొదలైనవి కొనవలసిన - వసరం అయినకేమిటి?

అది కాదయ్యా పోనీ ఈ మోహనరావు అసే స్కూలు ఫైనలు తప్పిన కుర్రవాడితో అతి హసిల్దారుకు యేమైనా పనివున్నదేమో? లేక ఆయన వాడి కోసమను చేస్తున్న ఖర్చుకంటే వాడి వల ఆయనకు ఎక్కువ ప్రయోజనాలు న్నాయేమో! తహసీల్దారు సుందరరామయ్యగారు అధికారిగా చాలా కఠోరుటకుడని పేరు. ఆ ఆఫీసులో అందరికీ ఆయనంటే హడలు. సహజంగా భాగ్యవంతుడు కాకపోయినందున పేదలను పిండి లంచం సంపాదించటం ఆయనకు గిట్టదు. రూథర్ ఫోర్డ్ వంటి యూరోపియన్ జిల్లాకలెక్టరైతే ఆయనను అవమానం లో ప్రవేశించారు. కనుక ఏదో ఆర్థిక స్వలాభ మపేక్షించి ఆయన మోహనరావును ఆదరిస్తున్నాడనే అవకాశ మేమీ లేదు. అది కాదయ్యా పిల్లల మీద అయనకున్న మమకారం వల్ల మోహనరావును సుందరరామయ్యగారు ఆదరించి పోషిస్తున్నారంటారా? ఆయనకు ఒక ఆడపిల్ల ఒక మగపిల్ల వాడూ వున్నారు. వాళ్ళిద్దరూ మోహనరావుకంటే చిన్నవాళ్ళే. సుందరరామయ్యగారి అన్న రామమూర్తిగారున్నారు. ఆయనకు అయిదుగురు మగపిలలు, ఇద్దరు ఆడపిల్లలు, పిల్లలమీద మమకారమే అయితే సుందరరామయ్యగారు ఆమమకారం, వాత్సల్యం వాళ్ళందరిమీద చూపించవచ్చు. వాళ్ళకాక ఆయనను ఆశ్రయించి బ్రతుకుతున్న కుటుంబాలు ఇంకా యెన్నో వున్నవి. వీళ్ళందరినీ వదిలి సుందరరామయ్యగారు యీ మోహనరావు మీద నే ఇంత మమకార వాత్సల్యాలు చూపించడానికి కారణం ఏమిటి?

కేవలం వారాల పిల్లవాడుగా మోహనరావు తహశీల్దారు గారింటికి వచ్చాడు. మోకాలు దిగీదిగనిలాగు, పెరిగిన పొట్ట కనిపించే చొక్కాతో తన బద్దకపచ్చి వారమిమ్మని అడిగిన మోహనరావును సుందరరామయ్యగారు ఎగాదిగా చూచి

"వారాలు చేసుకొంటూ ఏం చేస్తున్నావ్?" అన్నాడు.

"ఏమీ చెయ్యడం లేదు. ఏ మైనా చేదానికే వారాలు ఏర్పాటు చేసుకొంటున్నాను" అన్నాడు మోహనరావు వణుకుతూ. సుందరరామయ్యగారి ముఖం చిరుబుర్రు లాడుతూ వుంటుంది. ఆఫీసులో అటువంటి ముఖం లేకపోతే పనులు కావు. కనుక ఆఫీసులో అలవాటయిన ఆ ముక్కుచివరి కోపం ఇంట్లోకూడా ఆయనకు అలవాటై పోయింది. సుందరరామయ్యగారడిగిన ప్రశ్న చాలా సహజమైంది. అయినా అంతవరకు వారాలు చేసుకొనడం ఎట్లాగో తెలియని మోహనరావుకు ఆయన ముఖం పడ్డకి చూడగానే అమితమైన భయం పుట్టుకు వచ్చింది. తరుచుకొంటున్నాను వారాలు ఇవ్వమని అడగడం సహజం. అంతేగాని ఏమీ చెయ్యడం లేదు వారాలివ్వమని అడగటం ఏకో పెద్దతప్పన్న భావం మోహనరావు ముఖంలో ప్రత్యక్షంగా కనిపించుతున్నది.

సుందరరామయ్యగారికి మోహనరావు చెప్పిన సమాధానంవల్ల సర్వుడుచ్చినది అనవ్వుతో పాటు ఆయనకు తన బాల్యం గుర్తు వచ్చింది గొంతు ఎందుకొనిపోయి నవనాడులు ముడుచుకొని, ముఖం కందిగడ్డయి నిలబడిన మోహనరావు వంక ఆయన ఎగాదిగా చూచాడు.

"ఏవూరు మీది" అన్నాడు.

"వీరాలు,"అన్నాడు మోహనరావు

"వీరాలా?"

"ఎవరబ్బాయివి?" అన్నాడు తహసీల్దారు ఆలోచిస్తూ.

"నారాయణమూర్తిగారి..."

"ఓ, "నారాయణమూర్తిగారి అబ్బాయివా? పాపం మీ అమ్మగారెక్కడుంటున్నారు? ఇన్నాళ్ళూనువ్వెక్కడ చదువుకున్నావ్."

ఇత్యాది ప్రశ్నలతో ఆయనమోహనరావును చేరదీశాడు. మోహనరావు రూపంలో తహసీల్దారు సుందరరామయ్యగారికి తన చిన్నాటి రూపం కనిపించింది. మోహనరావు పనులలో ఆయనకు తన బాల్యచేష్టలు కనిపించినవి...

పరిగ్గా తన చిన్నతనం కూడా ఇదే విధంగా గడిచింది అన్నగారిని పెద నాయనద తత్తితే చేసుకొన్నాడు. తండ్రి తన పదకొండవయేట కలరావల్ల పోయినాడు. మేనమామఇంట తాను తలిదండ్రులు గడపవలసి వచ్చింది. ఎట్లాగో స్కూలుఫైనలు దాకా చెప్పించిన మేనమామ ఇక తనవల్ల కాదన్నాడు. అవతల అన్నగారు తనకంటే రెండేండ్లు పెద్దవాడైనా రెండు తరగతులు తప్పడంవల్ల ఇద్దరూ ఒకే సంవత్సరం స్కూలుఫైనలు పాసయినారు. అయితే తన మార్కులకూ అన్నగారి మార్కులకు పోలికలేదు. అయినా పెదనాయనగారు భాగ్యవంతుడు గనుక, ఆయనకు అత్తగా రిచ్చిన ఆస్తి కావలసినంత వుండడంవల్ల కొడుకును ఇంటగు చదువుకు మద్రాసుకు పంపించాడు.

సుందరరామయ్యగారికి ఆ నాడు కలిగిన భావాలు ఈవేళ మోహనరావు తన దగ్గర కువచ్చి వారాలిస్తారా అని అడిగినప్పుడు తిరిగి కలిగినవి. ఆనాడు తాను కూడా యిదే విధంగా అటు మేనమామతోగాని, ఇటు కన్నతల్లితోగాని చెప్పాపెట్టకుండా చేతివున్న పుంగరం బజవాడలో అమ్మి పట్నం చేరుకున్నాడు. ఆ తరువాతి ఎన్నో అవస్థలు పడ్డాడు. కొన్ని రోజులు తినడానికి తిండికి దొరక్క పుపవాసాలున్నాడు. పేపరి కాలంలో కాళ్లకు చెప్పులు గాని గొడుగుగాని లేకుండానే సూక్ష్మల రిజిస్టరు చేత్తో పట్టుకుని జార్జిటౌనుంచి పైలాపూరు, హాంబళంవరకూ ఎన్నోసార్లు నడిచాడు. ఎక్కి దగడపే ఎక్కకుండా ఎంతమంది

(5-వ పేజీ

పంచవర్ష ప్రణాళిక-కొన్ని సమస్యలు

—జి. డి. ఫరీక్—

పంచవర్షప్రణాళికనుగురించి అనేక విమర్శలు వస్తున్నవి. విమర్శనలను, సమర్థనలను ప్రణాళిక సమన్వయం చేయడం లేదనీ, ఆ విధంగా సమన్వయంచేసేలక్షణం ప్రణాళికలో లేదనేవిమర్శ ఈ ప్రణాళికనుగురించి వచ్చిన విమర్శలలోగల్లా ముఖ్యమైనది. కొంగా ప్రణాళికను సమర్థించేవారు ఇంకా సమర్థిస్తునేవున్నారు. ఆ ప్రణాళికను ప్రశంసించలేనివారి మీద దానిని సమర్థించేవారు అప్పుడప్పుడు విరుచుకుపడుతున్నారు కూడా పోతే విమర్శించేవారు యథాలూర్వంగా తమ విమర్శలు సాగిస్తునే వున్నారు. అసలు ఈ పంచవర్షిప్రణాళిక పూర్తిగా జయప్రదంగా అమలు జరిగినా దానివల్ల దేశానికి ఇసుమంతి ప్రయోజనంకూడా జరుగబోదన్న భావంకూడా విమర్శకులలో కనిపించుతున్నది. ఈవిధంగా ఉభయ పక్షాలవారు ఎడా పెడా తమ వాదనలు సాగిస్తున్నారు. ప్రణాళికను సమర్థించేవారు విమర్శకులను లెక్కచెయ్యడంలేదు. విమర్శకులు కూడా ప్రణాళికపట్ల సమరసభావం ప్రదర్శించడం లేదు. ఈ పరిస్థితివల్ల ప్రయోజనం లేదు. ఇటువంటిపరిస్థితి దేశంలో ఎక్కువకాలంవుంటే అసలు ఏప్రణాళిక ఫలప్రదంగా అమలుజరిగే అవకాశం వుండదు. కనుక ఈ పరిస్థితిని పరిష్కరించడం అవసరం. కనుక ప్రజాస్వామిక పరిపాలన యొక్క భవితవ్యంపట్ల ఆసక్తి గలవారందరు ఈ చర్చను సమన్వయం చేయవలసి వున్నది. విమర్శలను, సమర్థనలను వాటి వాటి స్థానాలలో అమర్చటం అవసరం. అప్పుడే ఈ విమర్శ ప్రతి విమర్శలు పరిణామాగి అదర్శం స్పష్టంగా తెలిసివచ్చి, ఆర్థికాభ్యుదయ ప్రణాళికను గురించిన ఆలోచనలు స్పష్టంకాగలవు.

ప్రణాళికను సమర్థించేవారు చెప్పే వాదనలలో ఈ క్రింద రెండూ ముఖ్యాంశాలు: దేశంలోని వాస్తవ పరిస్థితులదృష్ట్యా ప్రణాళిక రూపొందించబడింది. కనుక ఈ ప్రణాళిక ఆచరణ సాధ్యమైనదన్నది మొదటి అంశం. పోతే క్రమానుగత ఆర్థికాభ్యుదయంద్వారా దేశంలో ప్రజాస్వామ్య పరిపాలనకు వినియోగపడే ప్రణాళిక ఇదేనన్నది వారుచెప్పే రెండవ విషయం.

దేశంలోని వాస్తవ పరిస్థితుల దృష్ట్యా ప్రణాళిక రూపొందించబడిందన్నమాట నిజమే. ప్రణాళికలో దేశంలోని వాస్తవ పరిస్థితులు నిండి వృత్తమై వున్నవన్న మాటకూడా నిజమే. అయితే అంతేమాత్రాన ఈ వాస్తవాలు వాద ప్రతివాదాలకు అతీతమైనవనడం మాత్రం సమంజసంకాదు.

అయితే ఏది ఆచరణ సాధ్యం అనే విషయం ఆయా పరిస్థితులలోనున్న అవకాశాలపై ఆధారపడి వుంటుంది. ఈ అవకాశాలను గురించి వివిధ పక్షాల మధ్య ఏకాభిప్రాయం లేనప్పుడు ఆచరణసాధ్యం అనే విషయం గురించి భిన్నాభిప్రాయాలు వస్తవి. ఆచరణ సాధ్యమైన పద్ధతిలో చేసే కృషి ఆదర్శంగా, ఊహగా చెప్పబడే ప్రణాళికలకంటే ఎక్కువ మన్నన లందుతుంది. అంతమాత్రాన ప్రణాళికయొక్క గొప్పతనం గురించి వచ్చిన విభేదాలుమాత్రం పరిష్కారం కావు. ఇంకొక విషయం మేమిటంటే ప్రణాళికను అమలు జరపడంలో గల అవరోధాలను గురించి ఉభయ పక్షాల మధ్య ఏకాభిప్రాయం లేకపోయినట్లయితే, ఒకరు అవరోధాలుగా చెప్పినవి రెండవ వారి దృష్టిలో అనుల్లంఘనీయమైన అవరోధాలు కానప్పుడు, అభిప్రాయ భేదాలు, వాదోపవాదాలు వస్తవి.

కేంద్రంలోను రాష్ట్రాలలోను ఒకే పార్టీ అధికారంలో వున్నది. అయినా ఇవి ఎడా పెడాగా పనిచేస్తున్నవి. పరిపాలనా నిర్వాహకులలో ఐకమత్యం శక్తి సామర్థ్యాలు కొరవడినవి. ప్రణాళికా రచయితలు చెప్పే లక్ష్యాలకు, ప్రజల అనుభవానికి లంగరందడం లేదు. వీటన్నింటివల్ల ప్రణాళికను తయారుచేసి దీనిని నిర్వహించేవారు విమర్శకుల చేతులలో పడవలసివచ్చింది. ఇటువంటి పరిస్థితులలో ప్రణాళికానిర్వాహకులు మొదట తమసంస్థను చక్కదిద్దుకొనకపోయినట్లయితే, 'ఈ ప్రణాళిక ఆచరణ సాధ్యమైంది' అని వారెంతగా చెప్పినా ప్రజలలో నమ్మకంకలిగే అవకాశం కనిపించదు. ఈ దశలో ప్రణాళికనుగురించి జరిగే విమర్శలు త్వరగా ప్రజలకువన్నగలవు. కనుక ఆ విమర్శలను లెక్కచేయకపోయినా లేక అసలు వాటిని విన్నరించినా ప్రమాదమే. ఈ కారణం పురస్కరించుకొని పత్రికల్లోవచ్చే విమర్శల పేపాన పత్రికలమీద అధికారం చెలాయించి, రాజకీయ ప్రయోజనాలకు వాటిని వినియోగించు కొనడానికి ప్రయత్నించడం ప్రణాళికలో ప్రజాస్వామికి సంప్రదాయా లున్నవని చెప్పేమాటలకు వ్యతిరేకమే కాగలదు.

సుస్థిర ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి అవసరమైన ఆర్థికాభ్యుదయ పునాదుల నిర్మాణంకొరకే యిదంతా చేస్తున్నామని వాదించడం సరయిన వాదన కాకపోగా దారిద్ర్యం ఎక్కువగా వున్నచోట కమ్యూనిజం పెంపొందుతుందనే వాదనను భవిష్యత్ కార్యక్రమ సూచికగాకాక, ఒక హెచ్చరికగా మాత్రమే తీసుకోవాలి. ఇందుకొక ఉదాహరణ చెప్పవచ్చు. రష్యాలో ఆర్థికాభ్యుదయం ఎంతగా సిద్ధించినా అక్కడి పరివాలకులలో ఇప్పటికంటె ఎక్కువ స్వాతంత్ర్యం ఉండబోదు. అదేవిధంగా జర్మనీలో సాంకేతిక విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందివుండినా అక్కడి పరిపాలకులు నియంతృత్వ వైఖరికి స్వస్తి చెప్పి వుండబోరు. ఏ విధంగానైనా ఆర్థికాభ్యుదయం సాధించడం మన లక్ష్యం కాదు. సాంఘిక సాంస్కృతిక జీవనం పువగుబ్బేవింప జేయడంద్వారా ఆర్థికాభ్యున్నతి సాధించడం మన లక్ష్యం. ఈ విషయంలో ప్రణాళికా నిర్వాహకులు అప్పుడప్పుడు పొరపాటుగా ఆలోచిస్తున్నట్లు కనిపించుతున్నది.

ఈ ప్రణాళికను సమర్థించుకొనడానికి 'ప్రజాస్వామ్యం' అనే మాటను వినియోగించుకొనరాదు. అంటే ప్రజాస్వామ్యం పేరుచెప్పి తదితర విధానాల నవలంబించరాదు. ఇంతవరకు ఆర్థికాభ్యుదయానికి సూచించబడిన పద్ధతులన్నింటికీ విభిన్నంగా ఆర్థిక సమస్యలను పరిష్కరించి సాంఘికాభ్యున్నతికి కృషి చేయవలెన నెప్రగాఢ వాంఛకు ప్రజాస్వామ్యం అనేది చిహ్నం కావాలి. అంటే ప్రణాళికా నిర్వహణలో కూడా ఆదినుంచి ప్రజాస్వామిక దృక్పథం వుండాలన్నమాట. ఇటువంటి ప్రగాఢ వాంఛ, విశిష్ట దృక్పథం లేకుండా, అసలే చెయ్యాలి. ఈ విధంగా చేయగలిగినప్పుడు ప్రణాళికయొక్క పరిమితికి సంబంధించినచర్చకు అంత ప్రాముఖ్యం వుండబోదు.

ఇదేవిధంగా ప్రణాళికలో ఏది ముందు అమలుజరపాలి అనే విషయం గురించినచర్చకూడా అంత పెద్దసమస్య కాదని నిరూపించవచ్చు. అన్ని రంగాలలో ఒకేసారి క్రమమైన అభివృద్ధిని సాధించడమే ప్రణాళికయొక్క లక్ష్యమని చెపుతారు. ఒకేసారి అన్ని రంగాలలో అభ్యుదయసాధనకు కృషి జరగాలన్నంతిమాత్రాన అన్ని రంగాలలో సమానంగా కృషి జరగాలని అర్థంకాదు. పరిమితావకాశాల సమస్యను పరిష్కరించే సందర్భంలో అభ్యుదయం సాధించవలసిన ఏ ఒక్క విషయానికో అధికప్రాముఖ్యం ఇచ్చి, మిగతావాటిని నిర్లక్ష్యం చేయడం అనేది జరుగకుండు కనుక, ఈ దృష్టితో ప్రణాళికను అమలుజరిపేసందర్భంలో ప్రణాళిక అమలు జరిగే దశలనుబట్టి అవసరాలక్రమేణ నిర్ణయించబడుతుంది. ప్రణాళికయొక్క ఆశయాలు, అది సాధించవలసిన లక్ష్యాలనుబట్టి, అది తయారుచేయబడేప్పటి పరిస్థితులనుబట్టి అవసరాలక్రమేణ నిర్ణయించబడుతుంది అందుచేత ముందు వ్యవసాయాభివృద్ధి జరగాలా లేక పరిశ్రమల అభివృద్ధి జరగాలా అనే విషయమే అవసరాలక్రమేణ సమస్యగా భావించడం పొరపాటు.

పరిశ్రమలకు తగినంత రక్షణనేర్పరచి పారిశ్రామికాభ్యుదయం ద్వారా ఆర్థికాభ్యుదయం సాధించవలెనే పూర్వానుభవాన్ని బట్టి పై చర్చకు అవకాశం కలుగుతున్నది పారిశ్రామికాభ్యుదయానికేఅత్యధికప్రాముఖ్యం ఇచ్చే దృష్టితో ప్రణాళికను తయారుచేయవచ్చు. అంటే నిత్య జీవితావసర వస్తువుల ఉత్పత్తి విషయం పట్టించుకొనకుండా ముఖ్యంగా దేశరక్షణకు వినియోగపడే వస్తువులను పరిశ్రమలలో తయారుచేసి క్రమంగా ఆర్థికాభ్యుదయం సాధించడమే అటువంటి ప్రణాళికయొక్క ఆశయమన్నమాట. మన ప్రణాళికా నిర్వాహకులు ఈ లోపం గ్రహించారు. కనుకనే వ్యవసాయ పద్ధతులను సంస్కరించి, క్రమబద్ధం చేసే వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడం ద్వారా పారిశ్రామికాభ్యుదయానికి గట్టి పునాదులు ఏర్పరచవలెనని చక్కగా నిర్ణయించారు. కనుక ప్రణాళికా నిర్వాహకులు అవసరాల క్రమేణ విషయంలో చాలా గట్టినిర్ణయాలు చేశారు. అయితే అభ్యుదయ సాధనా ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి ప్రథమ ప్రాముఖ్యం ఇచ్చినంతమాత్రాన, ఆ అభ్యుదయ సాధనకు కావలసిన పాధనాలు నిర్ణయించబడినట్లు భావించరాదు. కాగా ఈ వ్యవసాయాభివృద్ధి సాధనకు వినియోగించబడే మార్గాలను గురించి వచ్చే విమర్శలను బాధ్యతాయుతంగా పరిశీలించడమవసరం.

పైన పేర్కొన్న బడిన విషయాలను బట్టి ప్రణాళికలోను అభ్యుదయ సాధనకు వినియోగించబడనున్న వ్యవస్థల మీదనే విమర్శకులు ఈ నాడు దాడి సాగిస్తున్నారని స్పష్టమవుతున్నది. ప్రజాస్వామ్య పరిపాలన యొక్క భవితవ్యంతో సంబంధం కలవారందరు ప్రణాళికలో ఇది నిజంగా ముఖ్య సమస్యగా భావించాలి. రాజకీయంగా సాధించదలిగ్గ ఆశయాలేమిటి, అర్థికంగా అనుల్లంఘనీయమైన సమస్య లేమిటి- అనేదే ముఖ్య సమస్య. "శ్రేయోరాజ్య స్థాపన" ఆశయంగా చెప్పుకొంటూ "మిశ్రమ ఆర్థిక విధానం" అవలంబించడం అనేది ప్రజాస్వామిక ప్రభుత్వ భవిష్యత్తుకు శ్రేయస్కరం కాదు.

'శ్రేయోరాజ్యం' అనేది రాజకీయ ప్రజాస్వామికానికి ఆర్థిక స్వరూపమని చెప్పదగ్గ నిదర్శన మేమీ లేదు. శ్రేయో రాజ్యస్థాపన ద్వారా రాజకీయ ప్రజాస్వామ్యం వస్తుందనే మాట పుక్కిటి పురాణంగా వుంటుంది. ఒక చెంప దేశంలో లక్షలాది ప్రజలు నిత్య జీవితావసర వస్తువులు దొరక్కనానా యాతనలు పడుతుంటే శ్రేయోరాజ్యం నెలకొల్పుతామని పదేపదే ఉపన్యాసాలివ్వడం వల్ల ప్రజలలో అసంతృప్తి ఎక్కువవుతుందేగాని తగ్గదు. కనుక ఇటువంటి

(6 వ పేజీ చూడుడు)

రెండు మహాసగరాలు

అమ్మకమునకు సిద్ధముగా నున్నది!

మూలం: చార్లెస్ డికెన్సు

అది ఒక వైభవోజ్వల మహాయుగం—వల్లకాటి అధ్వాన్నశకం; వెల్లివిరిసిన విజ్ఞానం—బ్రహ్మజెముడులా అజ్ఞానం; ఆశాకుసుమాలు పుష్పించిన ఆమధుర వసంతం — నైరాశ్యపు చలిగుబుళ్లు యీ చుకున్న శిశిరాస్యం; సర్వసంపత్సమృద్ధి—సర్వతోముఖ క్షామం; సూక్ష్మంగా చెప్పాలంటే—నేటి పరిస్థితికి నకలుగా వుంది నాటి పరిస్థితి.

అలాంటి కల్లోలదినాలలో లండన్ పారిస్ నగరాలను రెంటినీ పెనవేసుకుని సాగిన ప్రణయబలిదాన గాథ! ఆంగ్ల నవలా ప్రపంచ నిర్మాత చార్లెస్ డికెన్సు ప్రతిభా సంపత్తులు వెల్లివిరిసిపోయిన "టేల్ ఆఫ్ టూ సిటీస్" అనే 'క్లాసికల్' నవలకు అనువాదం.

అనువాదకులు:

శ్రీ తేన్నేటి సూరి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్ గా వెలువడిన ఈ రచనను యిప్పుడు గ్రంథరూపంలో అందజేస్తున్నాం.

వెల: రు. 3/-లు. పోస్టుఖర్చు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1

పేరూరులో ఇటీవల జరిగిన మొట్టు గోదావరిజిల్లా పర్యవేక్షకుల మహాసభ దృశ్యాలు. ఉపన్యసిస్తున్నది [illegible] రాజుగారు. ఆయన ప్రక్కన కూర్చున్నది అధ్యక్షులు తాళ్లూరి సూర్యప్రకాశరావుగారు. ఆయన ప్రక్కనున్నది ఆహ్వాన సంఘాధ్యక్షులు చిన సత్యన్నారాయణమూర్తిగారు. కుడివైపు చిత్రం ప్రేక్షకులలో ఒక భాగాన్ని ప్రదర్శిస్తున్నది.

Pitman's Publications

మీకు ఏవి కావలసినా అకర్షణీయమైన వ్యాపారషరతులమీద లభించగలవు.

Electrical Engineering — Mechanical Engineering
ShortHand & Typewriting - Book-Keeping & Accountancy.
Commerce and Banking — Aeronautics
Radio and Allied Subjects — A. B. C. Codes 5th, 6th & 7th Editions

ఫోకల్ ప్రెస్ లిమిటెడ్ వారిచే ప్రచురింపబడిన అన్ని ఫోటోగ్రాఫిక్ పుస్తకములు దయచేసి గుర్తుంచుకొనండి :-

ఎ. హెచ్. వీలర్ అండ్ కో.,
240, హారబీ రోడ్డు, పూనా, బొంబాయి 1.
సర్ ఇజాక్ పిట్ మన & సన్సు లిమిటెడ్, లండన్ కు ఏజంట్లు.

మీ కడుపులోని అమ్లాధిక్యతను నివారించును

బి. సి. పి. డబ్ల్యు. బ్రాండ్
మిల్క్ ఆఫ్
మెగ్నీషియా

అమ్లమును శీఘ్రనివారణము.
కడుపుబ్బరం తగ్గించును. తేలికైన
లేదిగా పనిచేయును జీర్ణశక్తికి
తోడ్పడును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంటు:
ఎన్. దేశాయిగౌండర్ & కో.,
41, ఇందరు వీధి, మదరాసు

సమిత్తమాత్రులు

(5 వ పేజీ తరువాయి)

భాగ్యవంతులతోనే తన జీవితం వెళ్లబుచ్చుకున్నాడు. అటువంటి రోజులలో ఒకనాడు మైలాపూరులో ఒక చెట్టిగారు సుందర రామయ్యగారిని అదరించి తనకొట్లో లెక్కలు రాసినందుకు సాగా ఎండకాలం పిలవులుఅయిపోయే వరకు పని చేయించి క్రిసిడెన్సీ కాలేజీలో చేర్పించాడు. ఆ చెట్టిగారికి ఇద్దరు ముగ్ధపిల్లలు బాల్యిద్దరికీ కాలేజీకి వెళ్ళవస్తుంటే పైసేటు కేటాయించుకుని మొదటి మూడు సెలలు ఆయన సుందర రామయ్యగారి కాలేజీ చదువు ఖర్చులు భరించాడు. ఆ తరువాత పొట్టలకు పిప్పు వచ్చింది అనున తెలిసి తేటలు చూచి కాలేజి లెక్చరర్లు కూడా సహాయం చేయగా క్రిసిడెన్సీలోకల్లా రెండవ వాడుగా సుందరరామయ్య గారు బియ్యే పాస్ అయ్యారు రిజిస్ట్రారు ఆఫీసులో గుమాస్తాగా పని చేసి ఆ తరువాత రెవిన్యూ డిపార్టుమెంటులో చేరి క్రమంగా తహసీల్దారయినాడు.

ఈ పాతికేండ్లలో ఆయన అనేక చోట ఉద్యోగం చేశాడు. చీరాలలో మెజస్ట్రేట్ గావున్న రోజులలో తనకు జబ్బు చేసింది. ఆ రోజులలో నే జారాయణమూర్తి-అంటే మోహనరావు తండ్రితో పరిచయమైంది. జారాయణమూర్తి తన కాలపు మనిషి కాదు పేదవాడే అయినప్పటికీ పుణ్యోగప్రయత్నం చెయ్యక లేదాధ్యయనం చెస్తూ బ్రాహ్మణ పిల్లలకు ఇంట్లో తిండిపెట్టి వేదం నేర్పేవాడు పల్లెలకువెళ్ళి తన విద్య ప్రదర్శించటం ఆయనకు చేత కాదు. ఎవరన్నా ఆయన పాండిత్యం మెచ్చుకొని తృణమో ఫణమో ముట్ట చెబితే, తనకంటే పేదవారికి దాన్ని ముట్టచెప్పేవరకు ఆయనకు నిద్రపట్టేది కాదు. తత్ఫలితంగా కటిక దారిద్ర్యంతో ఆయన చచ్చిపోయినాడు. ఆ జారాయణమూర్తికొడుకు మోహనరావు.

ఈ మోహనరావుకు తన చెలికాడు సహాయం చెయ్యాలి. ఈ పాతికేండ్లలో అనేకమంది పేదవాళ్ళను, చిరుద్యోగులను, తెలివితక్కువ వాళ్ళను తాను చూచాడు. వాళ్ళసంగతి వేరు. మోహనరావు సంగతి వేరు. కనీసం ఆయన కలాతో చించింది.

సుందరరామయ్యగారి చేతివలవల్ల సర్వీస్ కమిషన్ పరీక్ష అనుభవాలనికి దాని కోసాలలో అనేకమందికి ఉద్యోగాలు దొరికినవి. కాని, మోహన్‌రావు అదృష్టమేమో సుందరరామయ్యగారు ఖాదీ విషయంలో చేసిన ప్రయత్నాలలో ఒక్కటికూడా ఫలించలేదు. చివర కాయిత వినిగి మోహనరావుకు తన ఇంట్లో నే ఉండమన్నాడు.

తిండిపెట్టి పోషించినంత మాత్రాన ఆయన వాడిని తిక్కన దృష్టితో చిన్నచూపు చూడలేదు తన ఇద్దరు పిల్లలకు మోహనరావు పైసేటు చెప్పేవాడు. తనకు ముగ్గురు పిల్లలకే దృష్టితో నే సుందరరామయ్యగారు మోహనరావును చూచాడు. సుందర రామయ్యగారి కొడుకు శంకరం స్కూలు ఫైనల్లో చాలా మంచి మార్కులతో పాసయ్యాడు కాబట్టి మోహనరావు తెలియకుండా తన పిల్లలకు పైసేటు చెప్పేవాడు. సుందర రామయ్యగారి పిల్లలకు పైసేటు చెప్పేవాడు కాబట్టి పైసేటు దొరకడం కష్టమేమో కాలేదు.

ఈ విధంగా తహసీల్దారు గారింట్లో సుందర రామయ్యగారింట్లో నాలుగు పిల్లవాడుగా, ఆ తరువాత పైసేటు వాడుగా, ప్రవేశించిన మోహనరావు సుందరరామయ్యగారి కొడుకు శేషమ్మ గారు పోయినప్పటి నుంచీ అదివరకు తమగీసినగీటు దాటని శంకరం ఆయనను ప్రత్యేకంగా కాకపోయినా పరోక్షంగా యిదిరించుతున్నాడు ముంచి సంబంధం కుదిర్చి పెళ్ళిచేసుకోమంటే సుశీల పెళ్ళి ముందు చెయ్యమన్నాడు సుశీలనడిగితే ముందు అన్నయ్య పెళ్లి కావివ్వమన్నది ఇటువంటి సుందరరామయ్యగారికి ఇంట్లో సుశీల, మోహనరావులమధ్య జరుగుతున్న సంఘర్షణ అర్థంకాక పోవడంలో ఆశ్చర్యంలేదు

మొదట సుశీలకుయేర్పడిన సరుభావం అలాగేవుండిపోయింది కాని, తనతో యేమీ సంబంధంలేని ఒక యువకుడు జబ్బుతో యింట్లోవుండడం ఆమెపనిగాంచలేకపోయింది. పైగా అది సైఫాయిడ్‌గా పరిణమించింది వంట మనిషి ఒక్కరైతే ఎన్నని చెయ్యగలరు?

తాను ఈ మోహనరావుకు ఎందుకు పరిచర్య చెయ్యాలి??? ఇన్నాళ్ళు తన ఇంట్లోవున్నా, తనకు అయినవాళ్ళు ఎక్కడున్నారో ఒక్కసారి అడిగాడా మోహనరావు తనకు చెప్పలేదు తండ్రి పడిగితే వాడికెవరూ లేరన్నాడు అన్నాడు. ఇదేంతిమాటా? ఒకమనిషి "వా" అని చెప్పకోదగ్గవాళ్ళు ఎవరూ వుండకేవుండరా? తిమ్మిళ్ళు, అన్నలు, చెల్లెళ్ళు, అక్కలు మొదలయిన రక్తసంబంధపు బంధువులు కూడా వుండరా? ఒకవేళ లేరనే అనుకుందామనుకోకపోతే మాత్రం తన యీ మోహనరావుకు ఎందుకు పరిచర్య చెయ్యాలి? పైగా తనదిగా కాదిద్దరూ తన యింట్లో వుండడంవల్ల అనేక పుకార్లు కూడా పుట్టినవి. వాటిని తాను భరించి చెయ్యడం కాదు అటువంటివాటికి తాను వెనుకకు అస్తారమివ్వాలి? ఇన్నాళ్లూ ఇక్కడున్న వాడు ఈవాడు జబ్బుచేసింది కనుక ఎక్కడికన్నా లేచిపొమ్మంటే ఎట్లా పోతాడూ? ఈవిధంగా సుశీల ఆలోచనలు ఆలోచించేది. ఆలోచిస్తూనే మనసులో ఏరగించుకోంటూనే సుశీల మోహనరావుకు చాకిరీ చేసేది.

ఇలా వుంటూండగా చేదని కలవలకు శంకరం బెజవాడ వచ్చాడు మోహనరావుకు వచ్చింది టైఫాయిడ్ అని తెలిసి చాలా బాధపడ్డాడు అతనుపడ్డ బాధకన్న మోహనరావు మనసులో పడుతున్న వ్యథ చెప్పకోతగ్గది. తమకు ఎవరు? ఎక్కడ పుట్టాడు? ఎక్కడ పెరిగాడు? ఇప్పు డెక్కడ వుంటున్నాడు? ఎందు కుంటున్నాడు? ఈవాడు తన కయిన్న వచ్చిన యువతి సుశీల తనకు ఎందుకు చాకిరీ చెయ్యాలి? తను జనరల్ ఆస్పత్రిలో ఎందుకు చేరరాదూ? ఇటువంటి ప్రశ్నలు ఒక చెంప, మరొక చెంప తీవ్రమైన టైఫాయిడ్ పుణుగు మోహన్‌రావును వేధించుకు తింటున్నవి.

శంకరానికి సుశీల బాధ కొంతవరకు అర్థమైంది ఎమైనాసరే జనరల్ ఆస్పత్రిలో చేర్పించుదామని తండ్రిని ఒప్పించాడు. జనరల్ ఆస్పత్రిలో చేర్పించిన తరువాత సుశీల భాధ్యత మరీ ఎక్కువైంది. ఇన్నాళ్లూగా తాను మోహనరావును పరిగా అర్థంచేసుకోకపోలేదని సుశీల అనుకొన్నది అయితే ఇప్పుడు తనకు అర్థమయిందేమిటి? ఇంట్లో మోహనరావు లేకపోవడం ఏదో పెద్దలోటుగా అనిపించు మొదట్లో తోచింది. అక్కడికి శంకరం అనేవు పంతొమ్మిదేళ్ళ పెట్టడానికి చెయ్యకలిగిందంతా చేశాడు సుశీల కూడా అన్నం సరిగ్గా తినడంలేదనీ, మోహనరావును ఆస్పత్రిలో చేర్పించిన తరువాత సుశీలలోపం మరీ ఎక్కువయిందనీ శంకరం సుందరామయ్యగారికి చెప్పాడు. ఆయన ఒక నవ్వు నవ్వి వూరుకున్నాడు.

ముప్పయి రోజులైనా మోహనరావుకు వార్డులో చేంపకేదరాలేదు. పైగా పంథి ఎక్కువైంది ఆ పంథిలో మోహనరావు "తమిందు సుశీలా . . నాబల్లకాదు నేను చాలా పేదవాణ్ణి" "నేను పెండ్లిచేసుకోను... అమ్మ బాబో పెండ్లే" అని కలవరించేవాడు ఈ కలవరింతలు విన్న శంకరానికి ఈ జబ్బు తగ్గించకలిగింది సుశీల మాత్రమేనని తోచింది. అప్పటినుంచి సుశీల ఆస్పత్రిలో నే వుండేయేర్పాటు చేశాడు

ఎటాయితేనేం రెండు సెలలకు చిక్కి పగమై మోహనరావు ఆస్పత్రి నుంచి బయటికి వచ్చాడు ఒకటి రెండు రోజులు సుందరరామయ్యగారింట్లోవుండి మూడవరోజు గాంధీనగరంలో వేరేగది అద్దకు తీసుకుని వెళ్ళిపోయినాడు. ఎందుకు వెళ్ళాడో ఎవరికీ తెలియదు. శంకరరావు లాబొస్తే బెజవాడలో ఒక పేరుపడ్డ పని చేస్తుకొంటున్నాడు. సుందర రామయ్యగారింట్లో లేరు సుశీల ఇంట్లోవున్నా ఇప్పుడెందుకు వెళగడి అని అడగలేదు

అప్పటికి సుశీలకు ఇరవై ఎనిమిదేండ్లు మోహనరావు ఇంట్లోనుంచి వెళ్ళాడని తెలిసిన శంకరం సుశీలమీద విరుచుకుపడ్డాడు.

"తిప్పుంతా నాచేతన్నట్లు మాట్లాడతావేం? రోగంవచ్చి నుంచానికి అడ్డం పడితేదేవ్వేరాకీచేసినాకెళ్ళిచెయ్యకుండా నేను వదుకుతున్నానని మనిషిని కాస్తిపట్టుకొని బతిమాలాలంటావా?" అన్నాడు సుశీల

"వద్దు ఆయన వంతయింది. ఇక నువ్వు నుంచానికి అక్కడపడితే...!" అన్నాడు శంకరరావు.

"నువ్వేం నుంచకపోయితే నాగురించి నువ్వేమీ బాధపడకు"

"ఇంతకూ అసలు సంగతేమిటి? నీకు ఇష్టమేనంటావా?" ఎమిటిఇష్టం"

"అది మోహనరావు వచ్చిపోవడం"

"ఇష్టమవునో కాదోకో అదంతా నీ కెందుకూ?"

"పానీ ఆయనకైనా చెప్పకపోయినా?"

"ఎవరికి?"

"అది మోహన్‌కు"

"ఏమనీ?"

"వచ్చేవద్దని నేను ఎదన్నా అంటే నీకు కోపం వస్తుందికాని నువ్వు చేసిన పనేమీ బాగాలేదు."

"నేనేమీ చెయ్యలేదుఅంటుంటే"

"ఒక్కొక్కసారి ఏమీ చెయ్యకపోవడంకూడా తీరనే అవుతుంది"

"ఇంతకూ నువ్వనేదేమిటి?"

"మోహనరావు నీకు ఇష్టమోకాదో చెప్పు"

"చెప్పి లాభమేమిటి"

ఆతరువాతి సంగతి నాకుతెలియిపెట్టు" ఆ విధంగా శంకరం సుశీలను ఒప్పించి మోహనరావు దగ్గరకు వెళ్ళాడు. కాని, ప్రయోజనం లేకపోయింది. సుశీలకు తికెంతమాత్రం తగినవాడు కాడనీ, అసలు తనకు పెళ్లి చేసు కోవాలనే కోరికలేదనీ, అటువంటి కోరికే గనికి తిప్పకుండా సుశీలనే చేసుకుంటానన్నీ, మోహనరావు శంకరాన్ని చిన్నబుచ్చాడు. అంతివరకే ఆ తరువాతి వాళ్ళ ముగ్గురి మధ్య ఉరేటువంటి పొరుపూ రాలేదు. సుశీలకూడా పెళ్ళి ప్రతిపాదనడంవల్ల మోహనరావు తిరిగి సుందరరామయ్య గారింటికి తిరిగివచ్చాడు. మళ్ళీ యథాప్రకారం ముగ్గురు ముచ్చటగా నినిమాలకు వెళ్ళడం మొదలయినవన్నీ జరుగుతున్నవి. సుందరరామయ్యగారి పేరిట వున్న 20 వేల రూపాయల ఇన్సూరెన్సులో సగం సుశీల కిచ్చాడు.

మోహనరావు ఏదో హైకోర్టులో తెలుగు పండితుడుగా చేరాడు కోర్టులు పోయినగానే పెళ్ళిపోతున్నవి. కాని, ఈ ముగ్గురూ యీవాటికి అని వాహితులుగానే వుండడం అందులో ఫలానా సుందరరామయ్యగారి కూతురు ఎన్నోళ్లు వచ్చినా పెళ్లే చేసుకోలేదన్న అపవాదు ఈవాటికి సుందరరామయ్యగారిని చాలా బాధపెడుతున్నది. అయినా అయినోళ్ళం చెయ్యగలదు? డబ్బు ఇవ్వనని అనవచ్చు. కాని, కన్నకూతురు కిచ్చుకోక ఇంకెవరికి ఇస్తారూ? అయినా ఇదంతా తన కెందుకొచ్చిన గొడవ! ఈవాడు తనకు లోకంతో పనేమిటి అనుకొని సుందరరామయ్యగారు నిమిత్తమాత్రుడుగా కాలం వెళ్లబుచ్చుతున్నాడు.

మోహనరావు ఆ ఇంట్లో ఎవరికీ కాకపోయినా, ఆ ఇంట్లోని వాళ్లలో ఒకబడిలాగానే కాలం వెళ్లబుచ్చుతున్నాడు"

పంచవర్షప్రణాళిక

కొన్ని సమస్యలు

(5-వ పేజీ తరువాయి)

కుటుంబవ్యాపారాలకు స్వస్తి చెప్పి వాస్తవాలకు గమనించి యథార్థ పరిస్థితులను కొంచెం జాగ్రత్తగా అలోచించడం అవసరం.

ప్రజాస్వామిక ప్రణాళికకు తగి వున్నదని ప్రణాళిక రచయితలు సూచించిన విధ్రమ ఆర్థిక విధానం గురించి కూడా జాగ్రత్తగా పరిశీలించాలి ఒక రకంగా చూస్తే ఈ మిశ్రమ ఆర్థిక విధానం అనేది నిరుపద్రవకరమైనది. ఎందుచేతనంటే సాధారణంగా ప్రతి ఆర్థిక విధానం కలగాపులగంగానే వుంటుంది. అయితే ప్రణాళికలో ఆస్తుల యాజమాన్యం విషయంతో జచ్చే కూర్పులవల్ల స్వతంత్ర వ్యవస్థలకు ప్రమాదం రాగలదన్న భయం తో ప్రజాస్వామిక పంథాపాయాల పెంపుదలకు, ప్రజాస్వామిక పద్ధతుల తో ఆర్థికాభ్యుదయానికి మిశ్రమ ఆర్థిక విధానం వినియోగపడుతుందని ప్రణాళిక రచయితలు పేర్కొన్నట్లు తోస్తుంది ఈవిధంగా కమ్యూనిస్టులనియంత్రణ విధానాలనుంచి ప్రజలనురక్షించడానికి మిశ్రమఆర్థికవిధానం అనేది చిందాయుణిగా వినియోగపడగలదని ప్రణాళిక రచయితలు ఆశించియుండవచ్చు అందుకుగాను మిశ్రమ ఆర్థిక విధానం, పైసేటుఆస్తులను రద్దుచేసే పద్ధతిని సంస్కరిస్తున్నది ఆర్థిక రంగంలో పైసేటు పెట్టుబడులు, ప్రభుత్వపెట్టుబడులు ఒక దానివెంట మరొకటి కృషి చేయవచ్చునంటున్నది.

అసలు ఈ మిశ్రమ ఆర్థిక విధానమే అర్థంలేనిదని కొందరంటున్నారు అటు స్వేచ్ఛా వాణిజ్య విధానమూ లేక ఇటు కేంద్రానికి సర్వాధికారాలు గల ఆర్థిక విధానమూ-తో రెండంటే రెండే ఆర్థిక విధానాలు ప్రపంచంలో వున్నవని వారి వాదన ఆర్థిక వ్యవహారాలలో ఈ రెండింటిలో ఏదో ఒకటిమాత్రమే ప్రముఖపాత్ర నిర్వహించవలసినవని వారి మతం ఏది వాదనలోని బలం సంగతి ఎలావున్నా గమనించదగ్గ విషయం మేమటంటే నేటి మనుష్య ఆర్థికవ్యవస్థమీద ఎవరి అధికారంవుండాలి అనేది కాకే కొదన్నది. ఆర్థిక జీవితాన్ని జాతీయం చేసే పద్ధతిని వదలివేసి పంథ మూత్రానియంత్రణం పెంపొందే అవకాశం తగ్గించడం భాగ్యకాదు ఈవిధంగా జర్మనీ దక్కటి ఉదాహరణగా ఉపయోగపడుతుంది. దేశంలో కొంతవరకు ఆర్థికరంగంలో ప్రభుత్వేతర పెట్టుబడులు కృషికి అవకాశమిచ్చినా, ప్రణాళిక బద్ధమైన ఆర్థికవిధానంవల్ల స్వతంత్ర వ్యవస్థలకు ప్రమాదం మేర్పడకలదు ఆర్థికాధికారకేంద్రీకరణవల్ల ప్రజా స్వామికానికి వచ్చే ప్రమాదాన్ని ఆర్థిక జీవితంమీద ప్రభుత్వ పెత్తనం తొలగించి, ప్రభుత్వమే పరిశ్రమలు మొదలయినవాటిని నిర్వహించినంతమాత్రాన వైదొలగదు

అసలు ప్లానింగు అనేదేది పనికిరాదనే వాదనకు ఈ దృక్పథం దోహదపడగలదని కొందరనవచ్చు ఒక విధంగా చూస్తే ఈ ఆరోపణ సమంజసమే. ఎందుచేతనంటే సంఘంలో ఎవరో కొందరు సంఘానికి ఫలానా ప్రణాళికలను చేయాలుతుందని నిర్ణయించి, ఆ ప్రణాళికను సంఘంలో మిగిలినవారందరిమీద రుద్దేపద్ధతి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైనది అటువంటి ప్రణాళికల్లో సంఘానికి ఎక్కువ శ్రేయస్సు కలిగితే కలగవచ్చు. అంతే కాని అటువంటి ప్రణాళికలవల్ల స్వేచ్ఛా జీవితం పెంపొందదు ఈ విధంగా రాజకీయ ప్రజాస్వామికానికి, ఆర్థిక ప్రణాళికకు ఒకవిధమైన వైవిధ్యం కనిపిస్తుంది రాజకీయ ప్రజాస్వామ్యం పేరిట అధికార కేంద్రీకరణ జరిగితేగాని ఆర్థికాభ్యుదయం సిద్ధించదనేది ఇటువంటి ప్రణాళిక అంటుంది. మరో పెంపు అధికారమంతా ప్రజలదేనని రాజకీయ ప్రజాస్వామ్యం అంటుంది. ప్రజాస్వామ్యంలో విశ్వాసంగలవారు ఈ సమస్యను పరిష్కరించాలి పంచవర్ష ప్రణాళిక ఈ సమస్యను పరిష్కరించిందనే లేదనే మిమర్శ సమంజసమైనదే కనుక ప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణమైన ప్రణాళికకొరకు ఇంకా అన్వేషణ జరుగవలసిందే.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

జూలై 5 వ తేదీ మొదలు జూలై 11 వ తేదీ వరకు

గ్రహ స్థితి

రవి-కుజులు (మిథునం) బుధుడు (కటకం) గురు శుక్రులు (వృశ్చికం) శని (కన్య) రాహువు (మకరం) రంగుడు. 7 తే ఉదయం 8 గం 18 ని. వరకు (మేషం) 9 తే ఉ. 8 గం 57 ని వరకు (వృషభం) 11 తే మా 4 గం 57 ని వరకు మిథునం తర్వాతి కటకం.

రాశ్యంతర గ్రహయోగములు

రవి గురు (ద్విద్వాదశం) 9 ఉదయం రవి కుజ (యుతి) 10 శుక్ర రాహు (నవపంచమం) 11 రవి హిర్రాల్ (యుతి)

మార్కెటు మార్పులు

ముఖ్య గ్రహయోగములు నండి-బంగారములూ జారిల్లుకొంటవి (పతి) ఆముదాలు పాదరసం మొదలగు వాయిదా వ్యాపారాలలో యిబ్బందులు ఈవుతవి 6, 7 ల్లో స్వల్పమందిపచ్చి జారాంశానికి కొద్దిగా హెచ్చుదనం హెచ్చుగను అమ్మకానికి వినియోగించుకొనడం మంచిది.

మీ గ్రహ (రాశి) ఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో రవి-కుజ-బుధ-గురు-శుక్ర-శనులు అనుకూలంగు ముఖ్య గ్రహబలంచిక్కులను తొలగించడమే కాకుండా-మనస్థితిజారాశి-విజయానికి దారితీస్తుంది. ఉద్యోగ వృత్తుల్లో అనుకూల మార్పులు కలుగుతవి. ఆరోగ్యం గత వారంలోలాగే యుంటుంది కుటుంబంలో సోదరులూ - దాయాదులూ మొదలగు వారితో చిక్కులు కలుగుతవి. పరిచయంవల్ల కొంత మేలానికి అవకాశాలు కలుగుతవి 10 ప్రయాణం లాభకరం.

వృషభం (కృత్తిక, 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడు మాత్రం అనుకూలుడు. మానసికంగా శారీరకంగా కూడా ఆరోగ్యం దెబ్బతింటుంది. పలుమారు ఆగ్రహానికి లోనవుతారు. ప్రతికూలతలవల్ల కలిగిన చిక్కులను పదలించుకొనలేని పరిస్థితులు కలుగుతవి ఆర్థిక సమస్యలు పరిష్కారం కావు స్పెక్యులేషన్ తలపెట్టవద్దు సంఘంలో మాట దక్కించుకోవడం కష్టం అవుతుంది. పరిష్కారాలూ-ప్రయాణం - పెట్టుబడులూ ఆపడం మంచిది.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2 3 పాదాలు)

ఈ వారంలోశుక్రుడుఅనుకూలుడు. కాని ఈ యొక్క గ్రహం కూడా మంచి ఫలితం ఇరగా యివ్వలేని స్థితిలో యున్నదనే తలంపవచ్చు ఖర్చులు విశేషంగా పెరుగుతవి. తలపెట్టే ప్రయత్నాలు సుముఖంగా రావు శుభ పుణ్య కార్యాలు అనుతవి. వ్యాపార వృత్తుల్లో మనస్సు వక్రమార్గానికి లాగుతుంది మంచిపనులకూడా చెనిపిటెరు. అస్థిమార్పులు ప్రస్తుతం ఆపడం మంచిది. 5-6 ల్లో ప్రయాణం జరపకపోవడం మంచిది.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో గురు-శుక్ర-శనులు అనుకూలురు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు గత వారంలోకన్నా అనుకూలంగా యుంటవి శుభ పుణ్య కార్యాల పేరుతో ఎక్కువ ఖర్చులు చేస్తారు పలుమారు ఉష్ణ-పిత్త బాధలు కలుగుతవి ఉద్యోగ వృత్తుల్లో తరుచు మార్పులను త్వరపడి బాధించుకొనడం ఎంచిది. వార మధ్యమంలో మిత్రులవల్ల సహాయం కలుగుతుంది. ప్రయాణం-పెట్టుబడులూ ప్రస్తుతం ఆపండి

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో రవి కుజులు అనుకూలురు ఈవారాంతంలో పుగా కుటుంబ ఆర్థిక వ్యవహారాలలో మార్పులూ ప్రయత్నించి జరుపుకొనడం మంచిది లేదా పనుల చింతించెదరు. ఆరోగ్యం నిలకడగా యుంటుంది. ఇతరులు మిమ్మలను పంచేహించడం అందువల్ల జరుపవలసిన వ్యవహారాల్లో కొంత తాడు మారు కావడం జరుగుతుంది. 7, 8 ల్లో ప్రయాణ పరిష్కారాలు జరుపవచ్చు 11 ఆశాధికం

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి కుజ బుధ గురు శుక్రులు అనుకూలురు ఆరోగ్యం క్రమేణా సమకూడగలదు. గత అరు మాసాలలో కలిగిన అలజడి చాలా వరకు తగ్గుతుంది. కాని కొన్ని సమయాలలో కొంచెం కి జవాబుచెప్పకూడని పరిస్థితులుకూడా కలుగుతవి గమనించి తో లగడం మంచిది మీకు సహాయపడగల విజయమైన మిత్రులను యింకా మీరు కనుగొనలేక పోతారు సమయం వస్తుంది. వారాంతంలో ప్రయాణ పరిష్కారాలకు అనుకూలం

తుల (చిత్త 3, 4 పాదాలుస్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ శుక్రులు అనుకూలురు. రెండు ముఖ్య శుభగ్రహాలు అనుకూలంగా అగపడి వారు కుటుంబంలో తలపెట్టిన శుభకార్యాలు నిర్విఘ్నంగా రావు ఆర్థిక సమస్యలు దినదినానికీ పెరుగుతు నే యుంటవి ఆరోగ్యంకూడా తిన్న గాయుండదు కుటుంబ సమస్యలు దినదినానికీ పెరుగుతవి తృప్తియుండదు. దాయాదులవల్ల కొంత తొందర మనస్సునకు కలుగుతుంది. వారాంతంలో ప్రయాణం స్వల్ప లాభకరం.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో గురు శనులు అనుకూలురు. వ్యాపారవృత్తుల్లో అనుకూల మార్పులు తిగ్గుతవి కాని ఉద్యోగ నౌకరీల్లో అనుకూల పరిస్థితులు కలుగుతవి దగ్గిర బంధువులే శత్రువులుగా మారుతారు. వాటివల్ల మనస్సునకు ఆందోళన కలుగుతుంది. ఆస్తి అభివృద్ధిప్రయత్నాలు మానుకోవడం మంచిదిస్థిరమయినానుకూలంగా కొంత ఉదార గుణాలనుకూడా తగ్గించుకొని బలపడవలసిన సమయం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈవారంలో బుధుడుమాత్రం అనుకూలుడు. పూర్వాషాఢ 3, 4 పాదములూ, ఉత్తరాషాఢ ప్రథమపాదం వారికి దూరప్రయాణావశ్యకతి ఎక్కువగాయుంటుంది చేసే ప్రతి ప్రయత్నము కొంత మానసికబాధకు కారణం కాగలదు అందువల్ల జరపవలసిన కార్యక్రమాన్ని ఎంతో తగ్గించుకుంటే అంతమంచిది సమయాను కూలంగా కుటుంబభర్చు పెరుగుతుంది. 5, 6 ప్రయాణం జరపడం మంచిది

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈవారంలో రవి-కుజ-బుధ-గురు శుక్రులు అనుకూలురు. ముఖ్య గ్రహబలం వ్యాపారవృత్తుల్లో సమాలను తగ్గించకలదు స్పెక్యులేషన్-రేసులూ మొదలగు సాహసకార్యాలు కొంత అనుకూలంగా యుంటవి ప్రయాణంలో పడడం లేక దెబ్బలుతగలడం జరుగుతుంది జాగ్రత్తలుయుండడం మంచిది. ఆస్థిమార్పులు కుటుంబంలో కలహానికి దారితీయగలవు. ప్రస్తుతం ఆపండి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో బుధ-శుక్రులుమాత్రం అనుకూలురు. ఆర్థిక సమస్యలు పరిష్కారంకాకపోయినా మానసికంగా కొంత సంతృప్తికి లోనవుతారు. వ్యాపారవృత్తుల్లో ప్రవేశించడానికి పెట్టుబడులు కలుగుతవి. కాని ఏవైపుగా పడితే నూ ముందుకు జరుగకలేదు. ఆరోగ్యము గతవారంలోకన్న మేలుగా యుంటుంది దైవధ్యానం పదిలపర్చు అదియొక్కటే మీకు తిరుగులేదు. 11 ప్రయాణం లాభకరం.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో శుక్రుడుమాత్రం అనుకూలుడు. ఆరోగ్యం నిలకడగాయుంటుంది. కుటుంబ పరుంబడికన్నా ఖర్చులుఎక్కువ ఆకస్మికపుల వ్యవహారాలలో కొంతలేదుల ఆలోచనలు చేయవద్దు విశేష అవకాశాలు కలుగుతవి ఏవిధిగాలోచించినా కోర్టు కేసు ఎక్కువ ప్రయత్నాలు జరపవద్దు సంఘంలో పోటీలుచేయడం మంచిది కాదు.

ఆఫ్రికా వలసదేశాలలో ఫ్రెంచివారి దోపిడి విధానం

పశ్చిమఆఫ్రికా, మధ్యఆఫ్రికా కలిపి, ఆఫ్రికాలో ఫ్రెంచిపరిపాలకుల ఆధీనంలోవున్న వలస ప్రాంతము 7,5,00,000 చదరపు కిలోమీటరులు, అంటే యూరప్ ఖండానికంటే 1½ రెట్లు పెద్దది ఫ్రాన్సు విస్తీర్ణానికి 14 రెట్లు ధూళాగం.

ఈ రెండు వలసలలోనూ, ఫ్రెంచి పెట్టుబడిదారీవిధానం ప్రజలను నిలువు దోపుచేసి పిండుతోంది. ఈ ప్రజలను పోస్తున్న ఫ్రెంచి కంపెనీల లాభాలు ఆయేటికాయేడు అంతూ, పంతూ లేకుండా పెరుగుతున్నాయ్

ఈ కంపెనీలలో 30 పెద్ద కంపెనీలుకలిసి ఈ అయిదారు సంవత్సరాలలోనూ సంపాదించిన లాభాలను, ఫ్రెంచి అధికారిక ప్రకటనల నుంచి సేకరించి దిగువ పొందుపరుస్తున్నాం: 1946 లో 4580 లక్షల ఫ్రాంకులు, 1947 లో 8980 లక్షల ఫ్రాంకులు, 1948 లో 18770 లక్షల ఫ్రాంకులు, 1949 లో 19240 లక్షల ఫ్రాంకులు, 1950 లో 27340 లక్షల ఫ్రాంకులు, 1951 లో 31820 లక్షల ఫ్రాంకులు.

ఇలా ఆయేటికాయేడు వారిలాభాలు అలా తారతమ్యధానికిస్తున్నాయంటే-అక్కడి ప్రజల స్థితి బాబోటికి యెంత అధ్వాన్నంగా దిగజారిపోతున్నదో మనం తేలికగా ఊహించవచ్చు

లక్షోపలక్షల జానిక రైతు కుటుంబాలనుధూములలోనుంచివెళ్లగొట్టారు తిరగలాలు అనుభవించుతున్న వారి హక్కులను హరించారు. ఈ భూమి నంతా ఫ్రెంచి భూస్వాములకూ ఇతర యూరపియన్ భూస్వాములకూ కట్టగింతిచేస్తున్నారు. 800,000 హెక్టారుల విస్తీర్ణంగల పంట భూములను యూరపీయ వలసలకు పట్టాలిచ్చారు. (హెక్టార్ అంటే 2 471 ఎకరాలు), 140 లక్షల హెక్టారుల అరణ్యప్రాంతం యూరపియనుల స్వంతిస్తిగా పరిగణింపజేశారు, 800 లక్షల యెకరాల విస్తీర్ణం మైనింగ్ కంపెనీలకు స్వాధీనంచేశారు

ఈ దోపిడీ విధానంవల్ల జానిక ప్రజల పరిస్థితి శూర్యరంగా తయారైనది వుంది.

పశ్చిమఆఫ్రికా, మధ్యఆఫ్రికా కలిపి ఆఫ్రికాలో ఫ్రెంచిపరిపాలకుల ఆధీనంలోవున్న వలస ప్రాంతము 7,5,00,000 చదరపు కిలోమీటరులు, అంటే యూరప్ ఖండానికంటే 1½ రెట్లు పెద్దది ఫ్రాన్సు విస్తీర్ణానికి 14 రెట్లు ధూళాగం.

ఈ రెండు వలసలలోనూ, ఫ్రెంచి పెట్టుబడిదారీవిధానం ప్రజలను నిలువు దోపుచేసి పిండుతోంది. ఈ ప్రజలను పోస్తున్న ఫ్రెంచి కంపెనీల లాభాలు ఆయేటికాయేడు అంతూ, పంతూ లేకుండా పెరుగుతున్నాయ్

ఈ కంపెనీలలో 30 పెద్ద కంపెనీలుకలిసి ఈ అయిదారు సంవత్సరాలలోనూ సంపాదించిన లాభాలను, ఫ్రెంచి అధికారిక ప్రకటనల నుంచి సేకరించి దిగువ పొందుపరుస్తున్నాం: 1946 లో 4580 లక్షల ఫ్రాంకులు, 1947 లో 8980 లక్షల ఫ్రాంకులు, 1948 లో 18770 లక్షల ఫ్రాంకులు, 1949 లో 19240 లక్షల ఫ్రాంకులు, 1950 లో 27340 లక్షల ఫ్రాంకులు, 1951 లో 31820 లక్షల ఫ్రాంకులు.

ఇలా ఆయేటికాయేడు వారిలాభాలు అలా తారతమ్యధానికిస్తున్నాయంటే-అక్కడి ప్రజల స్థితి బాబోటికి యెంత అధ్వాన్నంగా దిగజారిపోతున్నదో మనం తేలికగా ఊహించవచ్చు

లక్షోపలక్షల జానిక రైతు కుటుంబాలనుధూములలోనుంచివెళ్లగొట్టారు తిరగలాలు అనుభవించుతున్న వారి హక్కులను హరించారు. ఈ భూమి నంతా ఫ్రెంచి భూస్వాములకూ ఇతర యూరపియన్ భూస్వాములకూ కట్టగింతిచేస్తున్నారు. 800,000 హెక్టారుల విస్తీర్ణంగల పంట భూములను యూరపీయ వలసలకు పట్టాలిచ్చారు. (హెక్టార్ అంటే 2 471 ఎకరాలు), 140 లక్షల హెక్టారుల అరణ్యప్రాంతం యూరపియనుల స్వంతిస్తిగా పరిగణింపజేశారు, 800 లక్షల యెకరాల విస్తీర్ణం మైనింగ్ కంపెనీలకు స్వాధీనంచేశారు

ఈ దోపిడీ విధానంవల్ల జానిక ప్రజల పరిస్థితి శూర్యరంగా తయారైనది వుంది.

విశ్వరాజ్యసమితి